విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 20 మార్చి 2025

# చంద్రబాబూ...రాజకీయాలు చూడొద్దు రైతు ప్రయోజనాలు చూడండి

- పోలవరం ఎత్తు తగ్గించడంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతాయి
- హంద్రీనీవా కాలువకు లైనింగ్ నిర్మాణం తో రైతులకు తీరని నష్టం
- కుప్పంకు నీళ్ల తీసుకెళ్లేందుకు వేరే మార్గం ఉన్నా పట్టించుకోని చంద్రబాబు
- రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రాప్తాడు, మార్చి 19 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాజకీయాలు చూడకుండా రైతుల ప్రయోజనాల గురించి ఆలోచించాలని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు కోరారు. బుధవారం విజయవాడలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పోలవరం లైవ్ స్టోరేజిలో ఉండే 80 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు 40 టీఎంసీలు తరలిస్తే ఎగువ ప్రాంతాలైన రాయలసీమకు 40 టీఎంసీలు తరలిస్తామని 2014 -19 మధ్య పట్టిసీమ పూర్తి అయిన సందర్భంలో చంద్రబాబు చెప్పారు. అయితే ఈరోజు 80 టీఎంసీల లైవ్ స్టోరేజీ లేకుండా...140 అడుగులకు ఫుల్ రిజర్వాయర్ లెవెల్ గా నిర్దేశిస్తూ కేంద్రానికి అండర్ టేకింగ్ ఇచ్చారు. దీన్నిబట్టి చూస్తుంటే పోలవరం ఒక బ్యారేజీ గా మార్చుతున్నారు. వరద సమయంలో మాత్రమే కుడి కాలువ, ఎడమ కాలువకు నీళ్లు తీసుకునే సౌలభ్యం మాత్రమే ఉంటుంది. వరదలు ఆగిపోయిన తర్వాత లైవ్ స్టోరేజ్ గా ఉండాల్సిన నీరు పోగొట్టుకునే పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు తీవ్రంగా నష్టపోతాయి.

హంద్రి నీవా కాలువ లైనింగ్ పనులు చేపడితే రానున్న రెండేళ్లలో కాలువ కింద ఉన్న గ్రామాల్లో భూగర్భజలాలు ఇంకిపోయి పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి వస్తుంది. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు జిల్లాకు నీళ్లు ఇచ్చే ఉద్దేశంతో గాలేరు-నగరి కడప జిల్లా నుంచి రాయచోటి నియోజకవర్గం మీదుగా పుంగనూరు బ్రాంచ్ కాలువకు, నివా బ్రాంచ్ కాలువకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను దాదాపు 3500 కోట్లతో తీసుకొచ్చారు. దాదాపు 1500 కోట్లు పనులు కూడా పూర్తయ్యాయి. ఇప్పుడు మీరు ఇక్కడ ఖర్చు చేస్తున్న 1000 కోట్లు అక్కడ ఖర్చు చేస్తే చిత్తూరు జిల్లాకు, కడప జిల్లాలోని రాయచోటి ప్రాంతానికి 20 టిఎంసిలు నేరుగా వస్తాయి. దానికి కరెంటు ఖర్చు కూడా కాదు. రాయచోటి వరకు గ్రావిటీలోనే కాలువ ఉంది. ఈ కాలవ పూర్తి చేస్తే జగన్మోహన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని చంద్రబాబు ఆలోచిస్తున్నారు.

ఏటా గండికోటలో 25 టిఎంసిల నీళ్లు నిలువ ఉంటున్నాయి. వాడుకోలేక సముద్రంలోకి వదులుతున్నారు. వర్షాల ద్వారా నీళ్లు వచ్చినా ప్రతి ఏటా కుందునది నుంచి సోమశిల ప్రాజెక్ట్‌కు నీళ్లు పోతున్నాయి. వాళ్లు కూడా వాడుకోక సముద్రంలోకి వదులుతున్నారు. ఆ నీటిని గండికోట ప్రాజెక్ట్ నుంచి గాలేరు%-%నగరి ద్వారా రాయచోటి మీదుగా చిత్తూరుకు ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి ఆలోచించారు. ఇప్పటికైనా చంద్రబాబు చిత్తూరు జిల్లాకు కడప జిల్లానుంచి తీసుకెళ్లండి.

40 టీఎంసీల అందరిని కాలువను జగన్మోహన్ రెడ్డి గారు 63 టీఎంసీలు చేశారు. కర్నూలు జిల్లా మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు కాలవను వెడల్పు చేసేలా నిర్ణయించారు. ఈ ప్రభుత్వం దీన్ని తుంగలో తొక్కుతోంది%ా

## ఆత్మకూరు కేజీబీవీలో 6 వ తరగతి, ఇంటర్మీడియట్ ఆన్లైన్ ప్రవేశాలకు దరఖాస్తు




- 2025-2026 విద్యా సంవత్సరం ఆన్లైన్ దరఖాస్తు
- 6, 11వ తరగతి విద్యార్థినీలు ప్రవేశాల కు దరఖాస్తు
- 7,8,9,10,12 తరగతులలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు
- ఆన్లైన్ దరఖాస్తు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు

ఆత్మకూరు, మార్చి 19 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్న ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల నందు 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 6, 11 తరగతులలో ప్రవేశం కోసం 7,8,9,10,12 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి మార్చ్ 22 నుండి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్ దరఖాస్తు స్వీకరించినట్లు సమగ్ర శిక్ష ఎస్ పి డి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అనాథులు, బడి బయట పిల్లలు , బడి మానివేసిన వారు పేద ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని ఈ దరఖాస్తు హెచ్ టి టి పి ఎస్://ఏపీ కేజీబీవీ. ఏపీసి ఎఫ్ ఎస్ ఎస్. ఇన్/ సైట్ ద్వారా పొందగలరని ఎంపికైన విద్యార్థినీలకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చని ఏదైనా సమస్య సందేహాలకు 7075159996,7075039990 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు ఆత్మకూరు కేజీబీవీ పాఠశాల నందు ప్రవేశం కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లీమరోస్ తెలియజేశారు.

## హెచ్.ఎల్.సి కాలువ ద్వారా పాముదాయి చెరువుకు నీరు ఇవ్వండి



రాప్తాడు, మార్చి 19 (అనంత ప్రభ)
హెచ్.ఎల్.సి కాలువ ద్వారా తమ గ్రామానికి నీరు ఇవ్వాలని అనంతపురం రూరల్ మండలంలోని పాముదాయి గ్రామస్తులు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి అసెంబ్లీ లో మంత్రి వద్దకు వెళ్లారు. తమ గ్రామంలో నీటి సమస్య గురించి వివరించారు. హెచ్.ఎల్.సి కాలువ ద్వారా ఇప్పటివరకు అనధికారికంగా నీరు తీసుకుంటున్నామని.. ఒక్కోసారి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అసలే భూగర్భ జలాలు తక్కువగా ఉన్న తమ ప్రాంతంలోని చెరువుకి నీరు రాకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తుంగభద్ర హై లెవెల్ కెనాల్ నుంచి తూము ఏర్పాటుచేసి.. తమకు శాశ్వతంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పరిస్థితుల గురించి పరిటాల సునీత, శ్రీరామ్ మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు...

### ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు శుభాకాంక్షలు

ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ నాయుడును మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు సునీత, శ్రీరామ్ ని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. గతంలో అనంతపురం జిల్లా అబ్జర్వర్ గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బీటీ నాయుడు... పార్టీకి ఎన్నో సేవలు అందించారని పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు ఆయనకు అధిష్టానం తగిన న్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు. అనంతరం బీటీ నాయుడును పరిటాల శ్రీరామ్ ఘనంగా సత్కరించారు..

## ఇప్పేరు లో పౌష్టికాహార పోషణమేల కార్యక్రమం



కూడేరు, మార్చి19 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామపంచాయతీ నందు బుధవారం ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐటీసీ వారి సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణమేల ప్రోగ్రాములు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐజిడి డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం దురగయ్య మాట్లాడుతూ ఈ పోషణ మేళా కార్యక్రమం 12 గ్రామాలలో ఈనెల 12 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుపుతున్నామని తెలిపారు. ఈ పోషణ మేళా ల కు 300 మంది పురుషులు, పిల్లలు పాల్గొని, ఎత్తు, బరువు కొలతలు చెక్ చేసుకుని, మరి కొన్ని ఆటలు గేమ్స్ ద్వారా బహువంతులు పొందినరు పోష్టిక ఆహారం గురించి క్విజ్ కండక్ట్ చేసినారు, గెలిసినవరికి ప్రైజెస్, న్యూట్రిషన్ కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేసినారు. 5 స్టాల్స్ ఏర్పాటు చేసి, మొదటి స్టాల్ లో ఎత్తు బరువు కొలతలు తెల్పిన్నారు.రెండవ స్టాల్ లో మంచి వంట పద్ధతులు, మంచి ఆహార పద్ధతులు, రింగ్ గేమ్, వీల్ గేమ్ స్నేక్ లాడర్ గేమ్, రింగ్ గేమ్, వీల్ గేమ్, స్నేక్ లడర్ గేమ్ అది. సూక్ష్మ పోష్టిక ఆహారం పైన అయోడిన్ డిఫిషన్సీ వలన కలుగు అనారోగ్య ల గురించి. మంచి ఆహారపు అలవాట్ల గురించి తెల్పినారు అందులో భాగంగా సూక్మ పోష్టిక ఆహారం గురించి అవగాహన,ఫుడ్ పిరమిడ్, అవగాహనా కల్పించినట్లు తెలిపారు, గర్భిణీ స్రీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పోస్టికహారం బాగా తీసుకోవాలి అని రక్త హీనత వున్నా వారు అయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని, పిల్లలు తెలివైన వారు. పుట్టుతారుఅని., అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే అయోడిన్ సాల్ట్, సూక్ష్మ పోస్టిక ఆహారం బాగా తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీపారిజాత నిరమల ఆశా రోజా ,ఎంపీటీసీ రమేష్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు

## తరిమెల బైపాస్ కెనాల్ కాలువ పనులకుతక్షణమే నిధులు కేటాయించాలి




శింగనమల, మార్చి 19 (అనంత ప్రభ)
సింగనమల మండలం తరిమెల సిపిఐ గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశం జరిగినది ఈ శాఖామహాసభలో
సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యంనారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ హాజరు కావడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యము నారాయణ స్వామి
మాట్లాడుతూ,

జిల్లావ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులైన తుంగభద్ర, హంద్రీనీవా ప్రాజెక్టులకునిధులులేక కాలువల పునరుద్ధరణ జరగక కాలువలో కంప చెట్లు పిచ్చి మొక్కలతో నిండినికర జలాలు కూడా సరిగా అందడం లేదు అందుకోసం ప్రాజెక్టుల క్రిందఉన్న కాలువలు పునరుద్ధరణ కోసం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలి. వచ్చే ఖరీఫ్ కాలానికి కాలువలు క్లీనింగ్ పూర్తిచేస్తే చివరి ఆయుకట్టు వరకు పంటలు పండించుకోవడానినికి అవకాశం ఉంటుంది మరియు తరిమెల బైపాస్ కెనాల్ కాలువ చాలా అధ్వానంగా ఉంది ఆ కాలువ పూర్తి చేస్తే తరిమెల కల్లుమడి గ్రామాలతోపాటు దాదాపుగా 30 గ్రామాల్లో త్రాగునీరుకు,సాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావుల్లో ఊట జలాలు పుష్కలంగా ఉంటాయి. బైపాస్ కెనాల్ కాలువ గతంలోని నిధులు ఉన్న పాలకుల శాపం వలన నిధులు వినియోగించలేదు ఇప్పటికైనా తరిమెలల బైపాస్ కెనాల్ కాలువనును పూర్తిచేయాలని మరియు జిల్లాలోని ప్రతి ఎకరంకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నాం రైతుల పరిస్థితి వర్షాకాలంలోనూ పంటల పండకఅప్పుల పాలై నారుమరియు రభీలో కూడా సాగునీరు అందక విద్యుత్ కోతలతో పంటలు నష్టపోతున్నాయి అందుకోసం ప్రభుత్వం రైతుల పైన దృష్టి సారించాలి పండించే పంటలకు మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లాలో డ్రైలాండ్ ఆర్టికల్చర్ లో విరివిగా రైతులకు మంచి మొక్కలు అందించి సరైన టైంలో బిల్లులు కూడా అందించాలని పేదలందరికి సంక్షేమఫలాలు అంధరికి అందించాలనిసిపిఐగా డిమాండ్ చేస్తున్నాం.
సీపీఐ నూతనగ్రామకమిటీ శాఖాకార్యదర్శి"వేంకటేశ్వరరెడ్డి, సహయకార్యదర్శి-రాజశేఖర్,దోడ్డెన్న తొమ్మిదిమంది కమిటిసభ్యులను ఎన్నుకోవడము జరిగింది.
ఈ కార్యక్రమములో మధుయాదవ్ ,చేనేతమధు,చికెన్ బాషా,వేంకటేశ్వరరెడ్డి, మసూద్ వలి,బాషా, రామాంజి, దుబ్బన్న, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ,పార్వతమ్మ, అల్లాబి,ఆదెన్నతదితరులుపాల్గోనడమైనది.

## బిజెపి పార్టీ గౌడ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



ధర్మవరం, మార్చి 19 (అనంత ప్రభ)
మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి చొరవతో మరియు ఆశీస్సులతో ధర్మవరం బాలికల జూనియర్ కళాశాల వద్ద వేసవి వేడిమి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ధర్మవరం బిజెపి పార్టీకి చెందిన ఈడిగ గౌడ సంఘం నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు వేసిన చలివేంద్రాలను మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు లభించేందుకు వీలుగా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా, సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రయత్నం చేపట్టిన ఓం ప్రకాష్ గౌడ్, మంజునాథ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్, ముత్యాలు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, డోలా రాజారెడ్డి, శ్యామరావు,శంకర చంద్రా, నబీ రసూల్,జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, అంగజాల రాజు, వీరనారప్ప, ఆనంద్ ,మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సజావుగా సాగిన హిందీ పరీక్ష



కూడేరు, మార్చి19 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాల లో బుధవారం జరిగిన హిందీ పరీక్ష సజావుగా జరిగినట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, కూడేరు మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 280 మంది విద్యార్థులు హిందీ పరీక్షలుకు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు , 278 విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు, విద్యార్థులకు ఎండ వేడిమి దృశ్య త్రాగడానికి చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేసినట్లు , వైద్య సిబ్బంది ని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, పరీక్షా కేంద్రం వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు ప్రత్యేకమైన నిఘాను ఏర్పాటు చేశారు.

## రక్తదానంలో ఆధ్యుడు డ్రైవర్ కృష్ణుడు




ఉరవకొండ, మార్చి 19 (అనంత ప్రభ)

రక్తదాత ప్రాణదాతతో సమానం. వరుసగా 38 సార్లు రక్తదానం చేసిన ఘనత డ్రైవర్ కృష్ణకు ఉంది. కర్తవ్యం దైవమాణికం అన్నారు. కృష్ణ డ్రైవర్ వృత్తిని దైవంగా భావిస్తారు. వృత్తిరీత్యా ఆయన డ్రైవర్. ప్రవృత్తి రీత్యా ఓ సమాజ సేవకుడు.

సామాజిక స్పృహ కలిగిన కృష్ణ ఉరవకొండ పట్టణంలో పదో వార్డులో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బాడుగ కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. కృష్ణది ఓ పాజిటివ్ బ్లడ్.

ఆపత్కాలంలో రక్తదాన ఆవశ్యకత ఏర్పడినప్పుడు చుట్టుకున్న స్పందించే నైజం ఆయనది. ఇప్పటి వరకు 38సార్లు వరుసగా రక్తదానం చేసి అందరి చేత శభాష్ కృష్ణ అనిపించుకున్నారు.

తాజాగా ఓ డ్రైవర్ భార్య శిరీష కు ఓ పాజిటివ్ బ్లడ్ కావలసి వచ్చింది. వెంటనే కృష్ణకు ఉప్పందించారు. స్పందించిన ఆయన రద్దు చేసుకొని హుటాహుటిన అనంతపురంకు బయలుదేరి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శిరీష కు రక్తదానం చేశారు.

ఎవరికి ఓ పాజిటివ్ రక్తదానం అవసరమున్న తక్షణమే తన నంబరుకును సంప్రదిస్తే24/7 రక్తదాన సేవలో తరిస్తానని తెలిపారు. దైవం మానవ రూపం అనేదానికి డ్రైవర్ కృష్ణ ప్రతిబింబం. శభాష్ కృష్ణ అంటూ అందరి మెప్పు ప్రశంసలు పొందుతున్నారు

## 25.వ తేదీన కలెక్టర్ గారి కార్యాలయం దగ్గర



పుట్టపర్తి, మార్చి 19 (అనంత ప్రభ)

కామ్రేడ్స్, ఈ నెల 25.వ తేదీన కలెక్టర్ గారి కార్యాలయం దగ్గర ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలుపై ధర్నా ఉంది కావున ప్రజా సంఘాలు మరియు సీఐటీయు అనుబంధం సంఘాలుగా ఉన్న పుడా, ఇంజనీరింగ్, మున్సిపల్, %బూూ% వాటర్ సప్లై, మిడ్డేమిల్స్, స్కూల్ స్వీపర్స్, భవననిర్మాణ కార్మిక సంఘం, తోపుడు బండ్ల సంఘం, హమాలీ సంఘం, సపాయి కార్మిక సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం,అన్ని సంఘాలు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ధర్నా లో పాలుగొని ధర్నాను విజయవంతం చేయాలనీ మనవి చేస్తున్నాం, సీఐటీయు. పుట్టపర్తి మండల కమిటీ.

సీఐటీయు మండల కన్వీనర్స్ పైపల్లి గంగాధర్, పెదబల్లి బాబా

## అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం చాబా ల గ్రామంలో పశు వైద్య శిబిరం



ఉరవకొండ, మార్చి 19 (అనంత ప్రభ)

ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, ఉప సంచాలకులు డాక్టర్ జి వెంకటేష్ పాడి పశువుల ఆరోగ్యం కోసం రైతులు గాలికుంటు, బ్రూ సెల్లో సిస్ వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. ఉప సంచాలకులు జి వెంకటేష్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం, పాలు తాగే దూడలలో మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. వ్యాధి సోకిన పాడి పశువులలో తగ్గే పాల ఉత్పత్తి శాశ్వతంగా నివారించవచ్చునని, పని సామర్థ్యం తగ్గకుండా పూర్తిగా అరికట్టువచ్చని, దూడలలో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. బ్లూ స్ లోసిస్ వ్యాధి వల్ల పశువులు గర్భస్రావాలు, మాయ పాలధార ఇతర జంతువులకు వ్యాపిస్తుంది. వ్యాధి పశువుల నుండి మనుషులకు సోకుతుంది. బ్రూ సెలిస్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గం అని తెలియజేశారు. టీకాలను నాలుగు నుంచి 8 నెలల వయసు గల పే య్య దూడలకు తప్పనిసరిగా టీకా చేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాను 4నెలలు దాటిన ప్రతి పసుపుకు టీకా చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర శర్మ, వెటర్నరీ అసిస్టెంట్లు మ-స్తాన్, నాగరాజు, వెంకటేష్, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరు




ధర్మవరం, మార్చి 19 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 3 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను మున్సిపాలిటీ పరిధిలోని అత్యవసర మరియు ప్రధాన అభివృద్ధి పనులకు వినియోగించనున్నారు. ఈ నిధుల ద్వారా నీటి సరఫరా వ్యవస్థ మెరుగుదల, రహదారుల మరమ్మతులు, డ్రెయినేజ్ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపర్చే పనులను వేగవంతం చేయనున్నారు. పట్టణ ప్రజల బాగోగులు దృష్టిలో ఉంచుకొని, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించేందుకు మంత్రి గారు ప్రత్యేకంగా కృషి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు చేస్తున్న విశేష సేవలకు ధర్మవరం ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి గారి అధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి మరిన్ని ప్రాజెక్టులు త్వరలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి గారు స్పష్టం చేశారు. ధర్మవరం మున్సిపాలిటీకి మంజూరైన ఈ నిధులతో పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు తెలిపారు.

## కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ




కూడేరు, మార్చి 19 (అనంత ప్రభ)

రాష్ట్రంలోని 352 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో (కేజీబీవీ) 2025-26 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం మరియు 7, 8, 9, 10, 12 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి. శ్రీనివాసరావు, ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయి.అనాథలు, బడి బయట పిల్లలు, బడి మానేసిన వారు (డ్రాపౌట్స్), పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తారు. https://apkgbv.apcfss.in వెబ్సైట్ ద్వారా పొందవచ్చు.ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందిస్తారు.సంబంధిత పాఠశాల నోటీసు బోర్డులో కూడా ఫలితాలు చూడవచ్చు.ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే 70751 59996, 70750 39990 నంబర్లకు సంప్రదించవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్ర శిక్ష ద్వారా, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో (కేజీబీవీ) ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన బాలికలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య



కూడేరు, మార్చి 19 (అనంత ప్రభ)

కూడేరు మండల స్థానిక మండల పరిధిలోని మరుట్ల -1 కాలనీలో బుధవారం రోజున ఓ యువ రైతు అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూడేరు పోలీసులకు మృతుడి కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు మరుట్ల1 వ నివాసం ఉండే గొల్ల కుల్లాయప్ప పెద్ద కుమారుడు గొల్ల గోపాల్ యాదవ్ (40) మంగళవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో తోటలో ఉన్న క్లోరో ఫైరీఫాస్ అనే పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు తన తల్లికి సంబంధించిన వ్యవసాయ భూమికి ఇద్దరు అన్నదమ్ములు భాగస్తులు కాగా తమ్ముడి భూమిని కూడా కౌలుకు తీసుకుని అన్నదమ్ములకు సంక్రమించిన భాగాలు రెండున్నర ఎకరాల భూమి కలిపి 5 ఎకరాలలో మూడు సంవత్సరాలుగా బ్యాడిగి మిరప సాగు చేసినట్లు బాధితుడి మామ గొల్ల శంకరయ్య విలేకరులకు వివరించారు. సుమారు 20 లక్షల రూపాయలు అప్పులు ఉన్నట్లు బాధితుడి భార్య వరలక్ష్మి ఆవేదనతో కన్నీరు పెట్టుకున్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుప

## సమాజ శాస్త్రం లో జి. హేమలత కు డాక్టరేట్ ప్రధానం



అనంతపురం, మార్చి 19 (అనంత ప్రభ)

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సమాజ శాస్త్ర సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి పర్యవేక్షణలో పి.హెచ్.డి పూర్తి చేసినందుకు గాను అనంతపురము ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లెక్చరర్ జి. హేమలత కు పి.హెచ్.డి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈమె అనంతపురము జిల్లాలో వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు సవాళ్లు అనే అంశం మీద పరిశోధనలు చేశారు. వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు పెంచడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధ మహిళల కోసం ప్రత్యేకంగా మరిన్ని పథకాలు ప్రవేశ పెడితే వృద్ధ మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తన పరిశోధన ద్వారా ఈమె తెలియజేశారు. జి. హేమలతకు పి.హెచ్.డి డాక్టరేట్ రావడం పట్ల విభాగాధిపతి మరియు డైరెక్టర్ డైరెక్టరేట్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ఆచార్య జి.వి.రమణ మరియు తోటి పరిశోధకులు, మిత్రులు అభినందనలు తెలియ జేశారు

## కేజీబీవీలో ప్రశాంతంగా జరిగిన హిందీ పరీక్ష




ఆత్మకూరు, మార్చి 19 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు పదో తరగతి హిందీ పబ్లిక్ పరీక్ష బుధవారం రోజున ప్రశాంతంగా జరిగింది. కేజీబీవీ పాఠశాల నందు 10 తరగతి విద్యార్థినిలు 44 మంది ఉండగా 44 మంది విద్యార్థినిలు పరీక్షలు హాజరైనట్లు ఉపాధ్యాయురాలు లీలావతి , కేజీబీవీ ప్రిన్సిపాల్ లీమరోస్ తెలియజేశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ గట్టు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ లీమరోస్ తెలియజేశారు. పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినిలకు ఎండ వేడిమిని దృష్టిలో ఉంచుకొని త్రాగడానికి నీరు, అలాగే వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు కేజీబీవీ ప్రిన్సిపల్ లీమారోస్, ఉపాధ్యాయురాలు లీలావతి తెలియజేశారు.

## జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ టీమ్ కు క్రీడా దుస్తుల పంపిణీ



అనంతపురం, మార్చి 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా జూనియర్ కాలేజీలో గర్ల్స్ హ్యాండ్ బాల్ టీం కు బుధవారం ఏకరూప క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా హ్యాండ్ బాల్ చైర్మన్ షేక్ రియాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర స్థాయి జూనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీలలో అనంతపురం జిల్లా ఘన విజయం సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. షిరిడి సాయి కన్స్ట్రక్షన్ మేనేజర్ ఉదయ్ , కోచ్‌లు, క్రీడాకారిణులు పాల్గొన్నారు.

# రథోత్సవానికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు..ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీమతి రత్న ఐపీఎస్ గారు..

శ్రీ సత్య సాయి జిల్లా, మార్చి 19 (అనంత ప్రభ)

గురువారం కదిరి పట్టణంలో జరుగునున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ కార్యక్రమానికి పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు తెలిపారు.

బుధవారం జిల్లా ఎస్పీ గారు రథోత్సవం నిర్వహించే ప్రాంతాన్ని, దేవాలయం లోపల,సమీపంలో, వాహనాల పార్కింగ్ తదితర ప్రాంతాలను పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు చేశారు.

అనంతరం జిల్లా ఎస్పీ గారు రథోత్సవం ఏర్పాట్లపై డి.ఎస్.పి , సిఐలు , ఎస్సైలు సిబ్బందితో, సమావేశమై, సమీక్ష నిర్వహించారు.

గత అనుభవాలను పోలీసు దృష్టిలో ఉంచుకొని ఈ రథోత్సవానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసి బందోబస్తు విధులను గురించి అధికారులకు జిల్లా ఎస్పీ గారు దిశా నిర్దేశం చేశారు.

ఈ రోజు జిల్లా ఎస్పీ గారు మరియు ఆలయ ఈఓ, చైర్మన్, డీఎస్పీ కదిరి, కదిరి టౌన్ ఇన్స్పెక్టర్ , రెవెన్యూ అధికారులు కలసి ఆలయ ప్రాంగణం , మాడవీదులలో తిరిగి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ను పరిశీలించడం జరిగినది.

బందోబస్తు కు వచ్చిన పోలీస్ సిబ్బందికి తగిన సూచనలు , కావలసిన ఏర్పాట్లను చేసి రథోత్సవం కు ఎలాంటి ఆటంకం కలుగకుండా చూడాలని కోరారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడుతూ....

కదిరి లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవ వేడుకలుకు జరుగునున్న నేపథ్యంలో ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుండే గాక



కర్ణాటక, తమిళనాడు నుండి వేలాదిమంది భక్తులు తరలిరానన్నారు.

ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యంహోకలగకుండా భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లను చేసి సులభంగా స్వామి వారిని దర్శనం చేసుకుని, క్షేమంగాతిరిగి వెళ్లే లాగా తగిన భద్రతను కల్పించే చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఇందుకు గాను ఆరుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు ,40 మంది ఎస్ఐలు సుమారు 500 మంది సివిల్ పోలీసులు, వంద మంది స్పెషల్ పార్టీ, ఆర్మ్డ్ రిజర్వుడు, 90 మంది ఏపీఎస్పీ పార్టీలతో మొత్తం 700 మంది పోలీస్ లతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఇందులో ప్రత్యేకంగా ఎలాంటి దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక క్రైమ్ టీమ్ లను అనంతపూర్ ,సత్యసాయి ,కర్నూలు,నంద్యాల, కడప తిరుపతి జిల్లా ల నుండి 60 మంది క్రైమ్ పోలీసులను పిలిపించి బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

ప్రత్యేకమైన సీసీ కెమెరాలు, డ్రోన్ లను ఉపయోగించి కమాండ్ న్కంట్రోల్ ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను, మరియు పార్కింగ్ ను



నియంత్రించి భక్తులకు సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు, డీఎస్పీలు సిఐలు, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.













## వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.
వట్టివేరులో క్యూసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

**చర్మాన్ని మెరిపిస్తుంది..**

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివే-రులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

**జిడ్డు చర్మం ఉంటే..**

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంధుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

**చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..**

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్లు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

**మొటిమలకు చెక్..**

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

## పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.

**జీర్ణక్రియ..**


పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

**ఏయే విటమిన్స్..**

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.

**గుండెకి చాలా మంచిది..**

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ సా-యిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.



**చర్మం, జుట్టుకి మంచిది..**

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

**ఇమ్యూనిటీ..**

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రీఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

**ఈ పోషకాలు ఉంటాయి..**

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.

**బెస్ట్ సమ్మర్ డ్రింక్..**

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..**

మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..

**రక్తహీనత దూరం అవుతుంది..**

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది. జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

**జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..**

పండిన మారేడు - ఒకటి, బెల్లం - రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి - పావు టీస్పూను, జాజికాయ పొడి - పావు టీస్పూను, చల్లటి నీళ్లు -జ్యూస్‌కు సరిపడా.
ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.

## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..

లివర్ ఫెయిల్ అయితే, మన బాడిలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

**బాలాసన..**

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి తగిలేలా నెమ్మదిగా శర్షీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

**అనులోమ, విలోమ ప్రాణాయామం..**

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

**ధనురాసనం..**

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

**అథోముఖ స్వనాశన..**

ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి.
ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి.
శ్వాస తీసుకుంటూ వదలండి.

**నవాసన..**

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.



# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు





సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోంది ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యూడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్ముందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో విక్కీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో విక్కీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com